# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

**దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి**

తొగుట, అక్టోబర్ 18 : దుబ్బాక అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడీల అనితాలక్ష్మారెడ్డి నివాసంలో ఆయన మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి పంచాయతీలను బలోపేతం చేశారన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలను అభివృద్ధి చేశారన్నారు. సాగునీటి సౌకర్యం 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గ్రామాల్లో పచ్చని పంట పొలాలతో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడిందన్నారు. అనంతరం కాన్గల్ సర్పంచ్ ప్రేమలాచంద్రారెడ్డి మనుమడు సమృద్ధిరెడ్డి శుభకార్యానికి హాజరయ్యారు. ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై సిద్దిపేటలోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్న మాజీ ఎంపీపీని పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ పుల్లగుర్ల ఎల్లారెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీశ్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీకాంత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొమురయ్య, సర్పంచులు గోవర్ధన్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు కలీమొద్దీన్, ఎంపీటీసీలు స్వామి, శరత్, మండల మాజీ అధ్యక్షుడు రాంరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రఘోత్తంరెడ్డి, నర్సింహులు, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీశైలం, లక్ష్మారెడ్డి, సాయికుమార్, రమేశ్, మహేశ్, అశోక్ ఉన్నారు.



దుబ్బాక : ఆకారంలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**మృతుడి కుటుంబానికి ఎంపీ పరామర్శ..**

దుబ్బాక, అక్టోబర్ 18 : మండలంలోని ఆకారం గ్రామానికి అబ్బరబోయిన నర్సింహులు విద్యుత్ షాక్‌తో ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు. ఆయన వెంట సర్పంచ్ నాగభూషణం, ఎంపీటీసీ లక్ష్మీనారాగౌడ్ ఉన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యువకులు

రాయపోల్, అక్టోబర్ 18 : దౌల్తాబాద్ మండలం ముబారాస్‌పూర్ గ్రామానికి చెందిన 40 మంది యువకులు బుధవారం దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారికి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. యువకులు మాట్లాడుతూ తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. ప్రజలు ఆశీర్వదించి బీఆర్ఎస్‌ను గెలిపిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి, నాయకులు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు..**

రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ఐదుగురు బీజేపీ సోషల్ మీడియా యువకులు, కార్యకర్తలు దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులకు ఎంపీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరినవారు లోట్ల శ్రావణ్‌రెడ్డి, ఇప్ప రాజు, శింగరమైన స్వామి, పురుషోత్తం, కరుణాకర్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సోలిపేట సతీశ్‌రెడ్డి, రాయపోల్ మాజీ ఎంపీటీపీ రాజుగౌడ్, రాయపోల్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరశర్మ, యూత్ నాయకులు పాల్గొన్నారు.



దౌల్తాబాద్ : ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన ముబారాస్‌పూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు



ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యను సన్మానిస్తున్న ముస్లింలు

## బక్కి వెంకటయ్యను కలిసిన ముస్లింలు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), అక్టోబర్ 18 : రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను బుధవారం అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామ ముస్లింలు కలిశారు. ఈ సందర్భంగా వెంకటయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## బీజేపీ నాయకుడిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్పన తదితరులు

రాయపోల్, అక్టోబర్ 18 : సామాజిక ప్రజా సేవకురాలు మహ్మద్ సుల్తానా ఉమర్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా కామెంట్ చేసిన బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తిండ్ల సత్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు. బుధవారం దౌల్తాబాద్‌లో కల్పన విలేకరులతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా నిరుపేదలు, అనాథ పిల్లలకు నిత్యం సమాజ సేవ చేస్తున్న సుల్తానా ఉమర్‌ను విమర్శించడం తగదన్నారు. సుల్తానా వ్యక్తిగత ఫేస్ బుక్‌లో ఫొటో పెట్టుకుంటే ఎవరికి ద్రోహం చేద్దామనుకుంటున్నారు.. దేశానికా..? దేహానికా అంటూ బీజేపీ నాయకుడు కామెంట్ చేయడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల సమయంలో సంయమనం పాటించాల్సిందిపోయి కుల మత విద్వేషాలను రెచ్చగొట్టడం తగదన్నారు. తెలంగాణలో ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు ఉంటేనే ఇంత అరాచకాలు చేస్తే పొరపాటున అధికారంలోకి వస్తే మహిళలకు రక్షణ ఉంటుందా..? అని ప్రశ్నించారు. కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేణు, సామాజిక ప్రజాసేవకురాలు సుల్తానా ఉమర్, మహ్మద్ ఉమర్, నాయకులు సదర్ యూసుఫ్, మాస్తాన్, అలీ, సాధిక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చేయూత అందించడంలో సంతృప్తి

జగదేవ్‌పూర్, అక్టోబర్ 18 : వికాస పిల్లలకు చేయూతనందించడం ఎంతో సంతృప్తినిస్తుందని జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం అన్నారు. బుధవారం మండలంలోని అలిరాజ్‌పేట ఎస్‌సీవీ రోస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉంటున్న 16 మంది పిల్లలకు బతుకమ్మ దసరా పండుగ కానుకగా కొత్త బట్టలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 16 ఏండ్లుగా వికాస పిల్లలకు పండుగ కానుకగా కొత్త బట్టలు అందిస్తున్నామని తెలిపారు. ఎంతో మంది వికాస పిల్లలను ఎస్‌సీవీ రోస్ సంస్థ అక్కున చేర్చుకొని వారి భవిష్యత్‌కు మార్గదర్శకులుగా ఉండడం అభినందనీయమన్నారు. వికాస పిల్లలు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీచంద్రశేఖర్‌రెడ్డి, సంస్థ డైరెక్టర్ సవిత, సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

ములుగు, అక్టోబర్ 18 : మండల కేంద్రం ములుగుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త ఎర్రన్న రామచంద్రం అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట ఎంపీటీసీ హరిబాబు ఉన్నారు.

# సంక్షేమ పథకాలతో సంతృప్తి

**మున్సిపల్ చైర్‌పర్సన్ వనితాభూంరెడ్డి**



దుబ్బాక టౌన్ : ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న చైర్‌పర్సన్ వనిత, బీఆర్ఎస్ శ్రేణులు

దుబ్బాక టౌన్, అక్టోబర్ 18 : బీఆర్ఎస్ హయాంలో పేదల జీవితాల్లో వెలుగులు నిండాయని, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాకలోని 18వ వార్డులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను మెచ్చి ప్రజలు బీఆర్ఎస్‌కు పట్టం కట్టేందుకే సిద్ధంగా ఉన్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఏదో విధంగా లబ్ధిపొందుతున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. కేవలం మాయమాటలు చెబుతున్న నాయకులతో ఎలాంటి ప్రయోజనం ఉండదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు, పింఛన్లు, కల్యాణలక్ష్మి వంటి పథకాలను అందజేస్తున్నదన్నారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో సామాజిక వర్గాలు, వెనుకబడిన కులాలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందన్నారు. గత ఎన్నికల్లో హామీ ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆకుల దేవేందర్, గోనె మధు, అంకం దుబ్బయ్య, భానుచందర్, హుస్సేన్, రేపాక పుష్ప, అరుణ, పండు, వేముల శ్రీను, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

గజ్వేల్ అర్బన్ అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారు 10,116 గాజులతో రోహిణి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చినది. సంతోషిమాత ఆలయంలో అమ్మవారు అర్ధనారీశ్వరి అలంకరణలో దర్శనమిచ్చింది. ఆలయ ప్రధానార్చకుడు దేశపతి రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు, నిత్యాన్నదానం చేశారు. లక్ష్మీప్రసన్ననగర్‌లో అమ్మవారిని కరెన్సీ నోట్లతో మహాలక్ష్మీదేవిగా అలంకరించి పూజించారు.

**అన్నపూర్ణగా విజయదుర్గామాత..**

కొండపాక(కుకునూరుపల్లి), అక్టోబర్ 18 : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొండపాక మండలం మర్పడగలోని శ్రీవిజయదుర్గా సమేత సంతాన మల్లికార్జునస్వామి క్షేత్రంలో విజయదుర్గామాత శాకంబరాలంకృత అన్నపూర్ణగా భక్తులకు దర్శనమిచ్చింది. క్షేత్ర నిర్వాహకులు డాక్టర్ చెప్పెల హరినాథశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు.

ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డికి అందజేస్తున్న పాస్టర్లు



## కేసీఆర్‌కు జైకొట్టిన పాస్టర్లు

గజ్వేల్, అక్టోబర్ 18 : గజ్వేల్ ఎమ్మెల్యేగా సీఎం కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి గెలిపించుకునేందుకు గజ్వేల్ పాస్టర్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. బుధవారం ఏకగ్రీవ తీర్మాన పత్రాన్ని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌కు అందజేశారు. గజ్వేల్‌లోని క్రిస్టియన్ భవనంలో జరిగిన సమావేశంలో పాస్టర్లు కేసీఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఎఫ్‌డీసీ చైర్మన్ మాట్లాడుతూ గజ్వేల్ అభివృద్ధి సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమని, కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి అద్భుతంగా తీర్చిదిద్దారన్నారు. గజ్వేల్ అభివృద్ధిని చూస్తే ఇతర రాష్ట్రాల నాయకులు ఆశ్చర్యపోయేలా ఉందన్నారు. ఎంతో మంది అధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడి అభివృద్ధిని చూసి నేర్చుకునేలా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత హ్యాట్రిక్ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలుస్తారన్నారు. సమావేశంలో ఆత్మకమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్, పాస్టర్లు రూబెన్, బాపురెడ్డి, యాకూబ్, మాణిక్యరావు, జయరాజ్, డెవిడ్, యోహన్, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.